శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

అంకమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భారీ విరాళం అందించిన ఎంపీ

కందుకూరు,సెప్టెంబర్15,ప్రభాతవార్త కాంగ్రేస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇటీవల ఆలయ పున:నిర్మాణం అయిన కందుకూరు గ్రామదేవత శ్రీ అంకమ్మతల్లిని శుక్రవారం దర్శించుకున్నారు.ఎంపీతో పాటు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.ముందుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి కందుకూరు ఎమ్మెల్యే మానుగుంటమహీధర్‌రెడ్డి ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా వేదమంత్రోచ్ఛారణల మధ్య శ్రీ అంకమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారి ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ విశిష్టతను ఎంపీకి వివరించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో వేమిరెడ్డి మాట్లాడారు.ఆలయాన్ని చాలా అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు.ఆలయ అభివృద్ధిలో భాగంగా తనవంతుగా 50లక్షల విరాళం అందిస్తానని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించారు.ఆలయాన్ని అద్భుతంగా తీర్చిద్దిన నేపథ్యంలో తనవంతుగా విరాళాన్ని ఇస్తానని హామీ ఇచ్చారు.అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఎంపీ,ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్ కందుకూరులోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు,ఇరిగేషన్ వర్స్‌పై ఎమ్మెల్యే ఎంపీకి వివరించారు.అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ కందుకూరులో అడుగుపెట్టగానే శ్రీ అంకమ్మతల్లి దర్శనం జరగడం శుభపరిణామమన్నారు.వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఇక్కడ నుండి ప్రకటించడం అంతా అమ్మవారి సంకల్పమన్నారు.ఆలయంలో ఉన్న శిల్పాలు చాల అద్భుతంగా ఉన్నాయని, వాటిని అలా తీర్చిదిద్దిన శిల్పులు మనరాష్ట్రంలో ఉండటం నిజంగా గొప్ప విషయమన్నారు.ఆయన పున:నిర్మాణంలో పాలుపంచుకున్న శిల్పులకు తప్పకుండా టీటీడీ ఆధ్వర్యంలో పనిచేసే భాగ్యం కల్పిస్తామన్నారు.ఇంతగొప్పగా తీర్చిదిద్దన ఆలయాన్ని ఇటీవల కాలంలో ఎక్కడా చూడలేదన్నారు.కమిటీసభ్యులు ఎంత కష్టపడ్డారో ఆలయాన్ని చూస్తేనే అర్థమవుతుందని చెప్పారు.ఎందరో దాతలు సహకారంతో ఈ పని సాధ్యమయిందన్నారు.రామాయపట్నం పోర్టును త్వరలోనే ప్రారంభిచనున్నారని, ఎంపీ అన్నారు.కేవలం రెండేళ్లలోనే ఒక బెర్త్ పూర్తి చేసి ప్రారంభిచేందుకు సిద్ధం కావడం ఎమ్మెల్యే పనితీరుకు నిదర్శనమని కొనియాడారు.అనంతరం డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ మాట్లాడుతూ 2012లోనే కందుకూరు పట్టణంలోని ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా అదించిన ఘనత ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిదన్నారు.దూర దృష్టి గల నాయకులు మన ఎమ్మెల్యే అని కొనియాడారు.ఇలాంటి నాయకుడిని వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మంచిపనులు, సేవా దృక్పథం,ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అని అన్నారు.వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తుచేశారు.ఇలాంటి వ్యక్తి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా పోటీ చేస్తున్నారని,కందుకూరు ప్రజలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని తప్పకుండా భారీ మెజారిటీ ఇవ్వాలని కోరారు.

బుచ్చిలో క్రైమ్‌రేటు తగ్గింది : జిల్లా ఎస్‌పి
బుచ్చి సిబ్బంది పనితీరు బాగుంది

బుచ్చి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి తిరుమలేశ్వర్‌రెడ్డి వార్షిక తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బుచ్చిరెడ్డిపాలెం మండలంలో క్రైమ్‌రేటు తగ్గిందని అన్నారు. కేసులు పరిష్కరించే విషయంలో కూడా ఎస్.ఐ,సిబ్బంది పనితీరు బాగుందని చెప్పారు. ప్రమాదాలు నివారించేందుకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే పదివేలు జరిమానా తప్పదని హెచ్చరించారు.ఈనెల నుండి డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుపడితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో డిఎస్‌పి వీరాంజనేయరెడ్డి,సర్కిల్ ఇనస్పెక్టర్ రామారావు,ఎస్ఐ వీరప్రతాప్ పోలీస్ మర్యాదలతో జిల్లా ఎస్‌పికి ఘనంగా స్వాగతం పలికారు.

సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిసిహెచ్

రాపూరు,సెప్టంబరు15ప్రభాతవార్త జిల్లా ఆసుపత్రులు సమన్వయకర్త డాక్టర్ రమేష్ నాథ్ శుక్రవారం రాపూరులోని ప్రభుత్వ క్లస్టర్ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను ఆరా తీశారు. ఆసుపత్రిలో వున్న అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఆసుపత్రిలో వున్న మెడికల్ స్టోర్‌ను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి ఇన్‌చార్జ్ వైద్యురాలు డాక్టర్ జి.నర్మదా దేవితో మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందేలా మరింతగా సువలను అందించాలని కోరారు.జిల్లా ఆరోగ్యక్ష కో ఆర్డినేటర్,ఆసుపత్రిలోని ఇతర వైద్యులు, వున్నారు

విఆర్‌ఒ సస్పెండ్

వింజమూరు,సెప్టెంబర్15,ప్రభాతవార్త: విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి కొత్తపల్లి రమణయ్య ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారని తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు తెలిపారు. తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని చాకలికొండ విఆర్‌ఒగా పనిచేస్తున్న రమణయ్యను డిప్యుటేషన్‌పై బుక్కాపురం పంచాయతీకి పంపారన్నారు. కానీ విఆర్ఒ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాడని పోలింగ్‌స్టేషన్ లో విధులను సరిగా నిర్వహించలేదని, తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూరీసర్వేలో సక్రమంగా పనిచేయకపోవడం, అధికారులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే విధులకు గైర్హాజరు కావడం , రాజకీయ పార్టీ కార్యకలాపాల్లో శ్రద్ధ చూపుతున్నాడన్న విషయాలపై జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారని తహసిల్దార్ తెలిపారు.

లైసెన్స్ పొందిన ఇంజనీర్లు, ఎల్‌టీపీమా వెబ్ సైట్ నమోదు అవ్వండి

నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 15,ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలో ఉన్న నుడా కార్పొరేషన్ మున్సిపాలిటీలలో లైసెన్స్ పొందిన సివిల్ ఇంజనీర్స్, ఆర్చిటెక్స్, ఎల్‌టీపీలు మా థికన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ అర్చిటెక్స్, అండ్ ఎల్‌టీపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వెల్‌సైబ్‌లో లాగిన్ అయి సభ్యులుగా చేరాలని రాష్ట్ర అధ్యక్షులు విఠపు లలితారామ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాసల శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని బాలాజీ నగర్, అన్నపూర్ణ అపార్టుమెంట్ సమీపంలో అసోసియేషన్ కార్యక్రమంలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163 వ జన్మదినాన్ని పురష్కరించుకుని అసోసియేషన్ సభ్యులు ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, జనరల్ సెక్రటరీలు మాట్లాడుతూ అసోసియేషన్ రాష్ట్ర మంతటా విస్తరిస్తోందని తెలిపారు. అలాగే ఇంజనీర్లకు, ఎల్‌టీపీలకు సహచరులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. సివిల్ ఇంజనీర్స్, ఆర్చిటెక్స్, ఎల్‌టీపీలు హెచ్‌టీటీపీ://డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టీహెచ్‌ఈసీఐవీఐఎల్ ఈఎన్‌జీఐఎన్‌ఈఈ ఆర్‌ఎస్ఏఎస్ఎస్ఎన్.కమ్ నమోదు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఉప్పు గిరీష్ రామరాజు, నరేంద్రబాబు, మోసెస్, టీఆర్ శ్రీను, కేఎన్ రాజు, తోట నాగరాజు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 15,ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం నిర్ధేశించిన సూచనల మేరకు ప్రతి మాసం మూడో శుక్రవారం నెల్లూరు నగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే ద్వారా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారాలను అందించాలని కమీషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో కమీషనర్ శుక్రవారం ఉద్యోగులు, సిబ్బంది, కార్మికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. విజ్ఞప్తులను సంబంధిత విభాగం అధికారులకు అందజేసి వెంటనే పరిష్కరించాలని కమీషనర్ ఆదేశించారు. గ్రీవెన్స్‌డేలో అప్కాస్ విభాగం-17, అకౌంట్స్-4, సీ సెక్షన్-2, ఇంజనీరింగ్-1, హెచ్ సెక్షన్-1 ఈ సందర్భంగా మొత్తం 25 అర్జీలు అందాయని కమీషనర్ తెలియజేశారు.

సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి

నెల్లూరు సెప్టెంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం ప్రజల నుంచి సేకరిస్తున్న ఆరోగ్య సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామనే విషయాన్ని వారికి తెలియచేసి సేకరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పెంచలయ్య ఆదేశించారు. శుక్రవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో ఆషానోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.డెమో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6 సర్వేలోని అంశాలపై కనకరత్నంసర్వే విధి విధానాలపై ఎస్ సహనలు ఆషానోడల్ అధికారులకు వివరంగా విశదపరచారు. ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6 సర్వే ప్రాధాన్యతను సంతరించుకుందని వారి సంపూర్ణ సహకారంతో సర్వే బృందాలకందించి దేశ ఆరోగ్య ప్రగతికి, ప్రణాళికల రూపకల్పనకు తోడ్పాటు అందించాలని ఆదేశించారు. డాక్టర్ మంజుల, డాక్టర్ సునీత, పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కాకాణి

ముత్తుకూరు,సెప్టెంబర్15,ప్రభాతవార్త రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొట్టెంపాడు గ్రామంలోని నక్కల కాలువ మేజర్ డ్రైన్ అభివృద్ధి పనులకు రూ.4.30కోట్లతో శుక్రవారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధి,రైతులతో కలిసి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రైతుల చిరకాల కోరిక అయిన నక్కల వాగు మేజర్ డ్రైన్ అభివృద్ధి పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు నక్కల కాలువ వద్ద ఆర్ అండ్ బి బ్రిడ్జి నిర్మాణానికి 10కోట్లు, తిరుమలమ్మపాలెం వద్ద ఆర్‌అండ్‌బి బ్రిడ్జి నిర్మాణానికి 12కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని,త్వరలోనే అధికారులు డిజైన్లు పూర్తిచేసి పనులు చేపట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.గత ప్రభుత్వం హయాంలో 2015లో వరదల సమయంలో పర్యటించిన నేతలు నక్కల కాలువ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని హామీలు ఇచ్చి విస్మరించారని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట తప్పకుండా రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఈ పనులకు నిధులు మంజూరు చేశారని చెప్పారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెంకటాచలం మండలం ఇడిమేపల్లి చెరువుకు 50లక్షల సొంత నిధులతో అటవీశాఖ భూముల్లో కాలువలు తవ్వించి రైతాంగానికి సాగునీరు అందించామని, ామదాసు కంట్రిగ రైతులకు సాగునీరు అందించామని మంత్రి గుర్తుచేశారు.ఇంజనీర్స్‌డే ను పురస్కరించుకుని ప్రఖ్యాత ఇంజనీరు దివంగత మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంచిపనికి ఎవరైనా ముందుండాలే తప్ప అడ్డదారులు తొక్కడం సోమిరెడ్డికి ఆనవాయితీ అన్నారు.అభివృద్ధిలో సోమిరెడ్డి కన్నా మంచినోడు జిల్లాలో లేరన్నారు. సోమిరెడ్డి ముడుపులు కాంట్రాక్టర్లు,మిల్లర్లు దగ్గర ఆయన హయాంలో ముడుపులు తీసుకుని వచ్చిన ముడుపులను ఇంట్లో లెక్కపెట్టుకోవడం తప్ప ఆయన నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతుల కళ్లలో ఆనందం చూస్తున్నామన్నారు. మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి,ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి బందెల వెంకట రమణయ్య, కోఆప్షన్ సభ్యులు జమీల్,నాయకులు,నెల్లూరు శివప్రసాద్,శ్రీధర్‌రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు పోలిరెడ్డి చిన్నపురెడ్డి,సర్పంచ్‌లు ఆలపాక సీనయ్య,ప్రతాప్, కృష్ణవేణి,మునుకూరు జనార్ధన్‌రెడ్డి,స్థానిక నాయకులు,వ్యవసాయ సహాయ మండలి చైర్మన్ కోడూరు ప్రతీప్‌కుమార్‌రెడ్డి,వెంకటశేషయ్య,జనార్ధన్‌రెడ్డి,అగ్ని పాల్గొన్నారు.

మండల స్థాయిలో సమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం

రాపూరు,సెప్టంబరు15ప్రభాతవార్త మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన రాపూరులోని మండల ప్రజాపరిషత్ కార్యలయం ఆవరణలో కలెక్టర్ హరినారాయణన్ జగనన్నకు చేపుదాం కార్యక్రమం నిర్వహించి పలు సమస్యలకు సంబందించిన వినతి పత్రాలను ప్రజల నుండి స్వీకరించారు. ఈ కార్యమ్రానికి మండలంలోని పలు గ్రామాల నుండి ప్రజలు హాజరై గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ వున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పిర్యాదులపై కలెక్టర్ పిర్యాదుకు సంబందించిన అధికారులతో అక్కడ మాట్లాడి వెంటనే సదరు ఫిర్యాదుల పరిశీలించి వేంటేనే సంబందింత అర్జీదారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. రాష్టంలో ప్రజలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ ఏడాది మే 9వ తేది నుండి ఈ జగనన్నకు చేపుదాం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో సమర్పించిన అర్జీలకు రసీదు ఇవ్వడంతో పాటు, సమస్యలు పరిష్కారం ఆయ్యాయా లేదా అన్న విషయాలను కూడా మరలా పోన్ చేసి తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నప్పటికి మండలాల నుండి జిల్లా కేంద్రాలకు రాలేక పోతున్న ప్రజల కోసం ప్రత్యేకంగా జిల్లాలోని ప్రతి మండలంలో ఈ కార్యక్రమం నిర్వహించి,ఆ రోజు జిల్లా అధికారులు అందరూ ఆ మండంలోనే వుండి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి బుదవారం, శుక్రవారం జగనన్నకు చేపుదాం కార్యక్రమం మండలాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాపూరులో జరిగిన జగనన్నకు చేపుదాంలో వివిధ శాఖలకు సంబందించి మొత్తం 144 అర్జీలు రావడం జరిగిందన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖలకు పంపడం జరిగిందని వీటిని నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని ఆదికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. నిర్ణీత గడువులోపు అధికారులు సమస్యలు పరిష్కరించకపోతే తనకు తెలియచేయాలని ఆయన ఫిర్యాదు దారులకు చూసించారు. జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ చిగురుపాటి ప్రసన్న, యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న, జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాథ్, నెల్లూరు ఆర్డీఓ ఎ. మలోలా, జిల్ల పరిషత్ సిఇఒ చిరంజీవి, జిల్లా పంచాయితీ అధికారి సుస్మితా రెడ్డి, ఆర్టీసి ఆర్‌యం శేషయ్య, జిల్లా అటవీశాఖాధికారి చంద్రశేఖర్, డ్వామా పీడి వెంకట్రావు,సర్వే ఎడి హనుమాన్ ప్రసాద్, డిఎస్పీ శివాజీ రాజా, డిఎస్ఓ వెంకటేశ్వర్లు,డిఇఒ గంగాభవాని, పిడిఐసిడిఎస్ హేనా సుజనా, సిపిఓ ఏఎన్ రాజు,అర్ అండ్ బి ఎస్ఇ గంగాధరం, నూడా వైస్ ఛైర్మన్ బాపి రెడ్డి,డిఆర్‌డిఓ పిడి సంబశివా రెడ్డి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వర రావు, నిటిపారుదల శాఖ ఎస్ఇ,ఇఇ బాబు రెడ్డి,ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎస్ఇ ఆర్ ప్రసాద్, ఇఇ శ్రీనివాసుల రెడ్డి,డిఇ మోహన్ రావు, హౌసింగ్ పిడి నాగరాజు, ట్రాన్స్‌కో ఎస్ఇఇఇ ఈశ్మాయిల్, జిల్లాలోని వివిద శాఖలకు సంబందించిన ఉన్నతాధికారులు రాపూరు తహశిల్దార్ ఐ.వి ప్రసాద్, యంపీడీఓ ఆప్పాజీ, మండలంలోని అన్ని గ్రామాల విఆర్ఓలు, పంచాయితీ కార్యదర్శులు, మండల సర్వేయర్, సచివాలయం సిబ్బంది, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

మీ నిర్లక్ష్యం విలువ మీ కుటుంబం

నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 15, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ ఆదేశాల మేరకు నగరంలోని స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్‌నకు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వహించిన గౌరవవందనం స్వీకరించిన తదుపరి కవాతును వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగా గైర్హాజరు కావద్దని హెచ్చరికలు జారీ చేశారు. మీ నిర్లక్ష్యం కారణంగా మీతో పాటు మీ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడతారు. తద్వారా ప్రమోషన్స్, ఇంక్రిమెంట్స్ నందు నష్టపోతారని తెలిపారు. అనంతరం పరేడ్ గ్రౌండ్, జిల్లా పోలీసు కార్యాలయం నందు సిబ్బంది సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పోలీసు సంక్షేమ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి. అనంతరం సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి సస్పెండ్, డిజర్సన్, బదిలీలు, ఈఎల్ఎఫ్‌పీ, భద్రత లోన్, అనారోగ్యం తదితర అర్జీలను స్వయంగా స్వీకరించి, నిశితంగా పరిశీలించి అడ్మినిస్ట్రేటీవ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డితో పాటు అడిషనల్ ఎస్పీ(క్రైమ్)ప్రసాద్(ఏఆర్), ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కావాలనే అరెస్టు చేశారు

కోవూరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరులో మూడు రోజులుగా టీడీపీ కోవూరు కన్వీనర్ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్ష శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ కేవలం తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక వైసీపీ ప్రభుత్వం అక్రమ అరెస్టులకు తెర లేపిందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి అన్ని విషయాలు ఇప్పటికే ప్రజలు పూర్తిగా అవగాహన చేసుకున్నార న్నారు. కడిగిన ముత్యంలా చంద్రబాబు నాయుడు బయటకు వస్తారని ఈ సందర్భంగా ఆయన తన ప్రగాఢ విశ్వాసాన్ని తెలియజేశారు. బుచ్చి మండలానికి సంబంధించిన నేతలు ప్రబాకర్‌రెడ్డి, శేషయ్య, హరికృష్ణ, కొండయ్య, రామానాయుడు, పురుషోత్తం, స్వామి, హరినాథ్, కళ్యాణన, మహేష్, సందాని, వైష్ణవి, తదితరులు ఉన్నారు.

23నుండి కార్మికుల సంక్షేమం కోసం జాతీయస్థాయిలో ఉద్యమం

నెల్లూరు,సెప్టెంబరు15 ప్రభాతవార్త-విద్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున న్న కార్మికవ్యతిరేఖ విధాలన వలన కోట్లాదిమంది కార్మికులు వారి హక్కులను కోల్పోవాల్సి వస్తుందని, కార్మికుల సంక్షేమం కోసం తమ సంఘం ఆద్వర్యంలో జాతీయస్థాయిలో ఉద్యమాలను నిర్వహించనున్నామని అఖిలభాతర భవననిర్మాణ కార్మికసంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు పేర్కొన్నారు. అఖిలభారత భవన నిర్మాణ కార్మిక సంఘం (సిడబ్ల్యూఎఫ్ఐ) 69వ వర్కింగ్ కమిటీ సమావేశాలు శుక్రవారం నగరంలోనిస్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రంలో ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడురోజుల పాటూ నెల్లూరు నగరంలో ఈ సమావేశాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. దేశంలోని సుమారు 18 రాష్ట్రాల నుండి ఈ సదస్సులకు హాజరు అయ్యారన్నారు. కార్మిక హక్కుల సాదన కోసం ప్రజా సంఘాలతో కలిసి జాతీయ ఉద్యమాన్ని నిర్మించనున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ నిర్మాణ రంగంలో కీలక భూమికపోషిస్తున్న 9కోట్ల మందికి పైగా నిర్మాణ రంగ కార్మికుల చట్టాలను తుంగలో తొక్కుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో చేపట్టే జాతీయ , రాష్ట్ర ప్రజెక్టుల నిర్మాణంలో కార్మికుల సంక్షేమం కోసం వసూలుచేసే సెస్సును ప్రభుత్వాలు ఇషానుసారంగా దారిమళ్లిసున్నాయని ఇది దురా ర్మగ్రమైనచర్య అని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలోని 78కోట్ల మంది కార్మికుల ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన సెస్సును కొన్ని రాష్ట్రాల్లో వసూల్లుచేయగపోగా, మరికొన్ని రాష్ట్రాల్లో జీవోలు ఇచ్చి మరి దారిమళ్లిసు ్నారని ఆరోపించారు. ఆంధ్రాలో పరిస్థితి మరీ ధారుణంగా తయారైందని, జాతీయప్రాజెక్టు అయిన పోలవరం నిరా ్మణంపై సెస్సును వసూల్లు చేయలేదని, కార్మిక సంక్షేమ బోర్డులోని కోట్ల రూపాయల నిధులను దారిమళ్లించేందుకు జీఓలను విడుదల చేసి కార్మికుల సోత్తును దోచుకుంటున్నారన్నారు. పోరాడి సాధించుకు కున్న హక్కులను, పని గంటలను కార్పోరేట్ శక్తులకు దారాదత్తంచేసి కార్మికులు శ్రమను దోచుకుంటున్నారన్నారు. దేశ వా ్యప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మూడు రోజులపాటూ చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన చేయటం జరుగుతుందన్నారు. కార్మిక సంక్షేమ బోర్డును నామ మాత్రంగా చేసి వాటి హక్కులను హరించారని ఆరోపించారు. వెంటనే కార్మిక సంక్షేమ బోర్డును పునఃప్రారంభించి సెస్సు నిధులను కార్మికుల అభ్యునతి కోసమే ఖర్చు చేయ్యాలని కోరారు. తాము భవిష్యత్‌లో చేపట్టబోయే ఉద్యమాలకు ప్రజా సంఘాలు కూడా వారి మద్దతును ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో భవననిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఉమామహేశ్వరారావు, సిఐటియూ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాలడి గోపాల్, నాయకులు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీర్ అనే పదానికే వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి మోక్షగుండం

బుచ్చి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త ఇంజనీర్ అనే పదానికే వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని స్పెషల్ పంచాయితీరాజ్ ఏఇ మల్లికార్జునరావు, హౌసింగ్ ఏఇ పెంచలయ్య ప్రశంసించారు. ఇంజనీర్స్ డే సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు.మొదట మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు తిరుమలకు కొండపైకి మొట్టమొదట దారి వేసిన మహోన్నత వ్యక్తి అని వారు కొనియాడారు.కేవలం సంవత్సరం కాలంలో రోడ్డు నిర్మాణం చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు.తరతరాలకు ఇంజనీర్లకు ఆయన ఆదర్శం అని వారు కొనియాడారు.ఈకార్యక్రమంలో భాగంగా పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డిని, స్పెషల్ పంచాయితీరాజ్ ఏఇ మల్లికార్జునరావుని, హౌసింగ్ ఏఇ పెంచలయ్యను, ఆర్‌డబ్ల్యూస్ ఏఇ వినయ్‌ని ఎంపిడిఒ పెంచలశ్యామ్ శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సూపర్నెంట్ మంజులమ్మ, సచివాలయం ఇంజనీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూనీ అయింది

మనుబోలు,సెప్టంబర్15,ప్రభాతవార్త:రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విదానాలతో ప్రజాస్వామ్యం కూనీ అయిందని తెలుగుదేశం పార్టీ పాలెట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపిం చారు.బాబు అరెస్ట్‌కు నిరసనగ మూడవరోజు మనుబోలులో పొదలకూరు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు శుక్రవారం రిలేనిరాహార దీక్షలు చేశారు.ఈశిభిరానికి సోమిరెడ్డి విచ్చేసి మాట్లాడారు.రాష్ట్రంలో ఆర్థికపరిస్తితి పతనమైందని రాష్ట్రం అయోమయంలో దిగజారిపోయిందని ,జగన్‌విధానాలపై విమర్శలు గుప్పించారు నెల్లూరు పట్టణంలో గాందీమార్గంలో నిరసన తెలుపుతుంటే పోలీసులు అడ్డుకోవడం దారుణమాన్నారు.బందు చేసుకునే హక్కుకూడా లేదని తెలిపారు.బాబుగారు ఒక్కరూ పాయి తీసుకున్నట్లు సాక్షాదారాలు,ఋజువులు లేవని స్కిల్ స్కామ్‌పేరుతో నలబై గంటలు చంద్రబాబు నాయుడ్ని ఇబ్బందులు పాల్జేసి జైలుకు పంపడం దారుణమని విమర్శించారు.జర్మనీకి చెందిన మచ్చలేని కంపెనీని అబాసుపాల్జేశారని సోమిరెడ్డి దుయ్యబట్టారు.రాజమండ్రి జైల్లో పవన్‌కళ్యాణ్,బాలకృష్ణ,లోకేష్ ములాకత్‌లో పవన్‌కళ్యాణ్ మాట్లాడిన తీరు రియలోహీరో అనిపించుకున్నాడని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో విభేదాలు పక్కనబెట్టి అందరు కలిసికట్టుగ తెలుగుదేశంపార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.జనసేనపార్టీ సర్వేపల్లి నియోజకవర్గ సమస్వయకర్త సురేష్‌మాట్లాడుతు రాష్ట్రంలో నాలుగున్నర ఏళ్ళుగ రాజ్యాంగం అమలు కావడంలేదని విమర్శించారు.తనతండ్రి చనిపోతే శవరాజకీయాలు చేసి గెలిచి తాను జైల్లోవుండి ప్రతిపక్ష నాయకలను జైలుకుపంపించాలనిజగన్‌మోహన్‌రెడ్డి చేసే కుట్రను సురేష్ ఖండించారు.సర్వేపల్లి నియోజకవర్గంలోకూడా అవినీతి ఎక్కువైందని విమర్శించారు.రాష్ట్రంలో అభివృద్ధి పనులులేవని వక్క పరిశ్రమలేదని,పోలవరం పూర్తికాలేదని విమర్శించారు.రాష్ట్ర అభివృద్ధికోసం జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ తెలుగుదేశంతో పొత్తుపెట్టుకున్నారని అన్నారు.అనంతరం కోవూరు నియోజకవర్గ టి.డి.పి యువనేత దినేష్‌రెడ్డి చంద్రబాబునాయుడి అరెస్టును ఖండించారు.ఈనిరసన శిభిరంలో సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,పొదలకూరు టి.డి.పి మండలాధ్యక్షుడు టి మస్తాన్ బాబు,బి.సినేత బొద్దులూరి మల్లికార్జున్,తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వి అరుణ,పోదలకూరు మహిళా అద్యక్షురాలు ఆదాల సుగుణ,మైనారిటి అద్యక్షుడు ఎస్.కె జమీర్‌బాష,ఎస్.సి సెల్ అద్యక్షుడు కొంగి వెంకటరమణయ్య,కొంగి మస్తానమ్మ,తెలుగునాడు ట్రేడ్‌యూనియన్ సెక్రటరి గందం రమేష్,అడపాల వినీల్‌రెడ్డి,మనుబోలు టి.డి.పి అద్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి,వెంకటాచలం తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్,తోటపల్లి గూడూరు అద్యక్షుడు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి,మామిళ్ళపల్లి శ్రీనివాసులనాయుడు,సాని వెంకటరమణయ్య,చేరెడ్డి కోదండరామిరెడ్డి,శివుడు రాజాగౌడు,ఆర్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వారిని పరామర్శిస్తున్న పోట్లూరి

నెల్లూరు సెప్టెంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం తోటపల్లి గూడూరు మండంలోని కొత్తకొడూరు రోడ్ మార్జిన్‌లో జీవనం సాగిస్తున్న చల్లయా నా దుల గుడిసెలు గురువారం రాత్రి 10గంటల సమయంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా కాలి బూడిద అయ్యి పోయాయి. ఆ సమయంలో ఆ గుడిసెలో నిద్రిస్తూ అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చౌతూరు నర్సమ్మను దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలో చికిత్స పొందుతున్నదన్న సమాచారం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ 50 ఇళ్ళకు ఒక వాలంటీర్‌ని నియమించి ప్రతి పేదవాడికి ఇళ్ళు నిర్మించి ఇస్తానన్న మాట మాటకే పరిమితమైయ్యాయని మండిపడ్డారు. జిల్లా మంత్రి నియోజకవర్గంలో యానాదులు గుడిసెలు కాలిపోయి 24 గంటల దాటినా ఇప్పటి వరకు జిల్లా అధికారులు సైతం స్పందించకపోవడం ఏమిటని మండిపడ్డారు. తక్షణమే అక్కడ నివసిస్తున్న చల్లా యానాదులకు మండల, జిల్లా అధికారులు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

సంపూర్ణ,సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఉదయగిరి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త: మండలకేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని యాదవపాళెంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులు బాలింతలతో సిడిపిఒ పచ్చవ లావణ్య సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు తల్లిబిడ్డల సంపూర్ణ సంక్షేమమే ప్రభుత్వ దే య్యమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా గర్భవతులు,బాలింతలు చిన్నారులకు పోషకాహార నియమాలపై అవగాహన కల్పించి వారికి మంజూరు అయిన పౌష్టికాహార కిట్లను అందించామని తెలిపారు. అదే విధంగా ప్రతి నెల వైద్య పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని చెప్పారు.ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ నూర్జహాన్, ఎఎన్ఎం వినీషాఅంగన్‌వాడీ కార్యకర్తలు చాంద్‌బేగం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు పంపిణీ

మర్రిపాడు,సెప్టెంబర్15,ప్రభాతవార్త: మండ లంలోని చుంచులూరు ఉన్నతపాఠశాలలో గత సంవత్సరం జరిగిన 10వ తరగతి పరిక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన నవ్యశ్రీ, ఆకాష్, చంద్రికలకు కీ.శే. తాళ్ళూరు శ్రీనివాసులు జ్ఞాపకార్థం చుంచులూరు గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ముక్కు ప్రమీల ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వరుసగా 7వేలు, 5వేలు, 3వేలు వంతున నగదు ప్రోత్సాహాలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ దాతల సహకారాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు మరింతగా రాణించిన గొప్పస్థాయికి ఎదగాలన్నారు. దాత ముక్కు ప్రమీల మాటాల్డఉతూ విద్య ద్వారానే జీవితంలో వెలుగులు వస్తాయని కావున విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, వారికి సహాయం చేయడానికి తామెప్పుడూ ముందుంటామన్నారు. ఈకార్యక్రమంలో కలిశెట్టి రాజేంద్రకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో మాలేపాటిని ఎమ్మెల్యేగా చేసుకుని తీరుతాం

కావలి రూరల్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేస్తున్న అక్రమాలు అన్నిఇన్ని కావని ఇవి ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికలలో ఆయనకు తగిన బుద్ధిచెప్పి కావలి ఎమ్మెల్యేగా మాలేపాటి సుబ్బానాయుడుని చేసుకుని తీరుతామని తెలుగురైతు జిల్లా ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో మూడవ రోజు శుక్రవారం కావలి టిడిపి కార్యాలయంలో బోగోలు మండల టిడిపి నాయకులు రిలేనిరాహార్ష చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, ఆయన సతీమణి మాజీ ఎంపిటిసి బొట్లగుంట జయలక్ష్మిల ఆధ్వర్యంలో మాలేపాటి సుబ్బానాయుడుకి, టిడిపి నాయకులకు పూలమాలలు వేసి మద్దతు ఇచ్చారు. అనంతరం బొట్లగుంట శ్రీహరినాయుడు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడుది అక్రమ అరెస్ట్ అని టిడిపి నాయకులే కాకుండా ఇతర రాష్ట్రాల నాయకులు, మాజీ ముఖ్యమంత్రులు ఫరూక్ అబ్దుల్లా, అభిలేష్ యాదవ్, బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ, మాజీ సుప్రీం కోర్టు న్యాయమూర్తి లాంటి ఎంతో మంది ప్రముఖులు కూడా ఇది కక్షపూరితమైన అరెస్ట్ అని చెప్పారన్నారు. ఈ రాష్ట్రంలో రాక్షసపాలన నడుస్తుందని దీనికి పోలీసులు కూడా సహకరిస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 14 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా ఈ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపారన్నారు. అవినీతికి పాల్పడాల్సిన అవసరం ఆయనకు ఏముందన్నారు. కావలి ఎమ్మెల్యే ఇసుక,గ్రావెల్ మాఫియాకు అంతులేకుండా పోయిందన్నారు. అక్రమంగా సంపాదించిన ధనాన్ని రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఓటుకు పది వేలు పంచాలనుకుంటున్నాడని విమర్శించారు. ఎంత పంచినా రానున్న ఎన్నికలలో ఓడిపోవడం ఖాయమని లేనిపక్షంలో రాజకీయాల నుండి పూర్తిగా తొలగిపోతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముసునూరు టిడిపి నాయకులు ఎస్.పాపమ్మ, యం.సుజాత, తాళ్ళూరి విజయమ్మ, శాంతమ్మ, జ్యోతి, సీతాపతి, ఆర్.వెంకటేశ్వర్లు, టి.హరీష్, మాల్యాద్రి, పి.బుల్లోడు, యం.శేషయ్య,కమతం శీనయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అల్లూరు వైసిపి నగర, మండల అధ్యక్షులు నియామకం

అల్లూరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్త అల్లూరు వైసిపి నగర పంచాయతీ అధ్యక్షులుగా దండా కృష్ణారెడ్డి, అల్లూరు మండల వైసిపి అధ్యక్షుడుగా బీద రమేష్ యాదవ్‌ను నియమిస్తూ శుక్రవారం జిల్లా వైసిపి కార్యాలయం నుండి ప్రకటించారు. అల్లూరు నగర పంచాయతీ అధ్యక్షులుగా దండా కృష్ణారెడ్డిని కావలి శాసన సభ్యులు సహకారంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నియమించినందుకు, వైసిపి మండల కన్వీనర్‌గా బీద రమేష్ యాదవ్ నియమించినందుకు మండల వైసిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. గతంలో మండల వైసిపి అధ్యక్షుడుగా పనిచేసిన దండా కృష్ణారెడ్డి అనుభవరీత్యా పార్టీని విజయపథంలో నడిపించగలడని ఆయన అభిమానులు తెలిపారు.

పెన్షనర్స్ సంఘ కార్యాలయంలో ఘనంగా ఇంజనీర్స్‌డే వేడుకలు

కావలి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త కావలి తాలూకా ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆ సంఘ కార్యాలయంలో ఇంజనీరింగ్ పితామహుడు,భారతరత్న డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఇంజనీర్స్‌డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఇంజనీర్లు గంగిశెట్టి వెంకట సుబ్బయ్య, గట్టుపల్లి శ్రీరామమూర్తి, రావి కోటిరెడ్డి, రవీంద్రలను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గొప్ప మేధావి అని, గొప్ప భారత ఇంజనీర్ అని కొనియాడారు. ఎన్నో ఆనకట్టలు,డ్యాంలు,సొరంగాలకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. యాంత్రిక శక్తిని ఉపయోగించి దేశ పారిశ్రామికాభివృద్ధిని సాధించడం జరిగిందని తెలిపారు. కృష్ణసాగర్ ఆనకట్టకు చీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారన్నారు. హైదరాబాద్‌ను వరదతాకిడి నుండి కాపడడానికి మూసి నదికి ఎగువ ఆనకట్టలు నిర్మించాలని సూచించారన్నారు. దానిని ప్రభుత్వం అమలు చేయడం జరిగిందన్నారు. అనంతరం మోక్షగుండం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రవికుమార్, సాయిరాంసింగ్, మేపూరు వెంకయ్య, ఇమానియేల్, చాకలికొండ శారద, ఆదిశేషయ్య, కృష్ణారావు,సాబ్జాన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

మర్రిపాడు, సెప్టెంబర్15,ప్రభాతవార్త: మండల కేంద్రమైన మర్రిపాడులో స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిపి గంగవరపు లక్ష్మీ శ్రీనివాసు లునాయుడు, భీమవరం సొసైటీ అధ్యక్షుడు సోమల మాధవరెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ గోపినాథ్ ఎంపిడిఒ మస్తాన్‌ఖాన్ తో కలసి మర్రిపాడులోని మిక్స్డ్ కాలనీలో ఆరోగ్య సమస్యలపై డోర్‌టుడోర్ సర్వే నిర్వహించారు. వైద్యులే ప్రతి ఇంటికి వస్తారని, ఏడు రకాల వైద్యపరిక్షలు, వారి ఆరోగ్య సమస్యలను బట్టి పరిక్షలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. తీవ్ర అనారోగ్య సమస్యలున్నవారికి పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు నర్శింహులు, నరసమ్మ, గృహసారధులు రత్తయ్య, ఓబులేశు, నాయబ్ , వాలంటీర్లు సురేష్, పద్మ, తరుణ్, సునీల్ , స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమృత్‌ఘాట్ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలి

మర్రిపాడు,సెప్టెంబర్15,ప్రభాతవార్త: ప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి ఆదేశానుసారం సెప్టెంబర్1నుండి 15తేదీ వరకు దేశవ్యాప్తంగా బిజెపి తలపెట్టిన అమృత్ ఘాట్ నిర్మాణానికి మట్టిని సేకరించే కార్యక్రమం నామట్టి-నాదేశం ను మర్రిపాడు మండల బిజెపి అధ్యక్షుడు కంది మల్లిఖార్జునరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని నందవరం, రామానాయుడుపల్లి, డిసిపల్లి పంచాయతీలో ఇంటింటికి వెళ్ళి మట్టిని సేకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరులకు గౌరవ సూచకంగా దేశంలోని వేర్వేరు ఆపంతాల నుంచి కళాశాలల్లో మట్టిని సేకరించి ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక స్థూపం పక్కనే అమృత్‌వాటిక పేరుతో ప్రత్యేక స్థూపాన్ని నిర్మించనున్నారని ఏక్‌భారత్ శ్రేష్ఠ్ భారత్‌కు ప్రనతీకగా ఈ అమృత్ వాటిక నిలుస్తుంది. దేశంకోసం ప్రాణాలు అర్పించిన వీరులకు నివాళులర్పించేందుకు నిర్వహిస్తున్న ఈకార్యక్రమానికి ప్రధాని నరే ంద్రమోడి పిలుపునిచ్చారు. ఈమహత్కార్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని ప్రజలను కోరడమైనది. ఈకార్యక్రమంలో బిజెవైఎం ఉపాధ్యక్షుడు అల్లంపాటి సాంబశివారెడ్డి,బిజెవైఎం జిల్లా కార్యదర్శి తిరుపతినాయుడు, వెంకటేశ్వర్లు, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, బిజెపి నాయకులు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజనీర్స్‌డే

కావలి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త దగదర్తి మండలంలోని నారాయణపురం ప్రాథమిక పాఠశాలలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 162 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీదరాల చెన్నయ్య మాట్లాడుతు ప్రతి ఒక విద్యార్థి,మోక్షగుండం విశ్వేశ్వరయ్యని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఉపకార వేతనంతో ఇంజనీరింగ్ చదువులు చదివి ఎన్నో పదవులను అలంకరించి భారతదేశానికి మరెన్నె సేవలు అందించిన మహనాయుడు ఆయన అని చెప్పారు. 1955లో ఆయన భారతరత్న పురస్కారం కూడా అందుకున్నారని తెలిపారు. ఆయన ఇండియన్ ఇరిగేషన్‌లో చేరి దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించడం జరిగిందని అన్నారు. జలాశయాల నిర్మాతగా,ఆర్థిక వేత్తగా శాశ్వత కీర్తిని గడించిన ఆయన పేరుమీద ఎన్నె సంస్థలు ఏర్పాటు అయ్యాయని,భారత దేశంలో ఎనిమి విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్‌తో సత్కరించాయని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సరస్వతి విగ్రహ ఆవిష్కరణ

బిట్రగుంట, సెప్టెంబరు 15 ప్రభాతవార్త బోగోలు మండలం కొండబిట్రగుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సరస్వతి దేవి విగ్రహాన్ని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్థామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి ఆవిష్కరించారు. పాఠశాల కమిటీ కోరిక మేరకు శ్రీరాంమాల్యాద్రి సరస్వతి విగ్రహాన్ని తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అందుకు దాత సహకరించడం అభినందనీయమన్నారు. వేదగిరి సత్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు నరసింహారావు, జయమ్మ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ, పాఠశాల ప్రధానోనాధ్యాయుడు యం.ప్రసాదరావు, విద్యాకమిటీ చైర్మన్ రావి శీనయ్య, ఎంపిడివో కార్యాలయ పాలనాధికారి రేవూరు గోవిందరావు,విశ్రాంత పంచాయతీ రాజ్ ఎఇ గోపీకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కూరపాటి మాధవరెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీరాంగోపాల్, వైసిపి నేత కర్తం సురేంద్ర రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్‌లో ఇంజనీర్స్‌డే

బిట్రగుంట, సెప్టెంబరు 15 ప్రభాతవార్త బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఇంజనీర్స్‌డేని జరుపుకున్నారు.ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కావలి పబ్లిక్ హెల్త్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.విజయలక్ష్మిని సత్కరించారు. అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.యన్.రెడ్డి, ఎవో ఆర్.వి.రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఎ.కిరణ్‌కుమార్, వై.కిరణ్‌కుమార్, వివిధ విభాగాలధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళల్ని ఆదరించిన భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ

బిట్రగుంట, సెప్టెంబరు 15 ప్రభాతవార్త బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అనాథ ఆశ్రమంలో శుక్రవారం ఇద్దరు మతిస్థిమితం లేని మహిళలకు చోటు కల్పించారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలంలో రోడ్డు మీద తిరుగుతున్న ఇద్దరు మహిళలను ఒంగోలు సఖీ సిబ్బంది వీరికి అప్పజెప్పారు. వీరికి వైద్య సహాయం అందించి వారి యోగక్షేమాల్ని చూసుకుంటామని భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు కె.సింహాద్రిరావు దంపతులు తెలిపారు.

వైసిపి మండల కన్వీనర్‌గా రెండోసారి మద్దిబోయిన రఘు ఎంపిక

బిట్రగుంట, సెప్టెంబరు 15 ప్రభాతవార్త బోగోలు మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్‌గా బోగోలుకు చెందిన మద్దిబోయిన వీరరఘు యాదవ్‌ను వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వైసిపి పార్టీ ఏర్పాటు నుండి క్రియాశీలక కార్యకర్త నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ 2018 సంవత్సరంలో మొదటిసారిగా కన్వీనర్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం జరిగిన శాసనసభ ఎన్నికలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో భారీ మెజార్టీతో అన్ని స్థానాలు కైవసం చేసేందుకు కృషి చేశారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేసేలా మండల కన్వీనర్‌గా ఆయన రెండో దఫా ఎన్నికయ్యారు. ఎంతో బాధ్యతతో, నమ్మకంతో రెండోసారి కూడా మండల పార్టీ అధ్యక్షుడుగా నియమించినందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, జిల్లా నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కార్పొరేటర్ నాగార్జున ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నెల్లూరు సిటీ, సెప్టెంబరు 15,ప్రభాతవార్త నెల్లూరు నగరంలో 13వ డివిజన్ యలమవారిదిన్నె వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ సమీపంలో స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నగర శాసనసభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ పి.అని ల్ కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం అదే ప్రాంతంలో రూ.30లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మా ట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేని విధంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేసిన మాజీ కార్పొరేటర్ మా ధవయ్య ఆయన కుమారుడు కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జునలను ప్రత్యేకంగా అభినందించారు. పేద, బలహీన, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బడుగు వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంత మంది కలిసికట్టుగా పోటీ చేసినా గెలవలేరన్నారు. చంద్రబాబుకు స్వచ్ఛందంగా మద్దతు పలికే పరిస్థితిలో టీడీపీ కార్యకర్తలు లేరన్నారు. జనసేన, టీడీపీ పార్టీలు ఎన్నికల తర్వాత బంగాళఖాతంలో కలవడం ఖాయమన్నారు. తప్పు చేసిన వారిని శిక్షించడం తప్పా అని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రానున్న ఎన్నికల్లో టీడీపీతో కలిసి పోటీ చేస్తానని తీసుకున్న నిర్ణయంపై జనసైనికులు అసంతృప్తిగా ఉన్నారన్నారు. భూ స్థాపితమైన టీడీపీ ఎన్ని జన్మలెత్తినా తిరిగి అదికారంలోకి రావడం కలేనని తెలిపాఉ. డిప్యూటీ మేయ

వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరి

బిట్రగుంట, సెప్టెంబరు 15 ప్రభాతవార్త బోగోలు మండలంలో ఈ నెల 18వ తేదిన వినాయక చవితి పర్వ దినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసే వినాయక విగ్రహాల మండపాలకు అనుమతి తప్పనిసరి అని బిట్ర గుంట ఎస్ఐ శేఖర్‌బాబు తెలిపారు. వినాయక విగ్రహాల మండపాలు నిర్వహించే కమిటీలు, వారి సభ్యుల పేర్లు తప్పనిసరిగా నమోదు చేసి విద్యుత్, పోలీస్ శాఖల అనుమతులు తీసుకోవాలని కోరారు. మైకులు ఉపయోగించాలనుకుంటే కావలి డిఎస్పీ అనుమతి వుండాలన్నారు. అలాగే నిమజ్జనం చేసే తేదిని కూడా పోలీసులకు తెలిపాలని ఈ నిబంధనలు పాటించనివారిపై చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చ రించారు.

సమతుల్య ఆహారంతో ఆరోగ్యం

జలదంకి, సెప్టంబర్15, ప్రభాతవార్త: పోషకవిలువలుగల్ల ఆహారం తీసుకోవడంవల్ల మంచిఆరోగ్యం సమకూ రుతుందని వింజమూరు ఐ.సి.డి.ఎస్ సి.డి.పి.ఒ పద్మజాకుమారి పేర్కొన్నారు. పోషకాహార మాసోత్స వాలలో భాగంగ జలదంకి ఎస్.టి అంగన్‌వాడీ కేంద్రంలో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగ ఆమె మాట్లాడుతు గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహారలోపం అదికమించి సంపూర్ణ ఆరోగ్యవం తులుగ తీర్చిదిద్దడమే అక్యంగ పోషకాహారమాసోత్స వాలు చేపడుతునానమని అన్నారు. ఆహారంలో ప్రతిరోజు పం డ్లు, ఆకుకూరలుతీసుకోవాలని సూసించారు. అంగన్‌వాడీలద్వార అందించే పౌష్టికాహారాన్ని అందరు తప్పకుండ గర్భిణీలు ఉపయోగించుకోవాలన్నారు. అదే సమయంలో చిరుదాన్యాలను తరచూ ఆహారంలో చేర్చుకునే విదంగ అలవాటు పడాలన్నారు. ఇళ్ళవద్ద ఆకుకూరలు సాగుచేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ హైమావతి, ఎస్.సి. హెచ్ అంగన్‌వాడీకేంద్ర కార్యకర్త ఎం. విజయ, ఎస్.టి కేంద్ర కార్యకర్త పి. సు గుణ, ఎస్.సి.ఎ కార్యకర్త సి. హెచ్ సౌజన్య, కమ్మపాళెం టీచర్ ఎం. శాంత, ఆశా వర్కర్లు, తలు ్లలు, గర్భవతులు, తదితరులు పాల్గొన్నారు.

జలదంకిలో రెండవరోజు టి.డి.పి రిలేదీక్షలు

జలదంకి, సెప్టంబర్15, ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై బనాయించిన అక్రమకే సు, అరెస్టును నిరసిస్తు జలదంకిలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన రిలేనిరాహారదీక్షలు రెండవరోజు శుక్రవారం కూడా కొనసాగాయి. యువనేత గంటా అశోక్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈదీక్షలో పెద్ద ఎత్తున ఆపార్టీనాయకులు పాల్గొనగ స్తానిక మహిళలు మేముసైతం అంటు పాల్గొనినిరసన తెలి పా రు. ఈసందర్భంగ ఆపార్టీ సీనియర్‌నేత తల్లపనేని మధునాయుడు మాట్లాడుతు రాష్ట్రంలో జగన్‌మో హన్‌రెడ్డి పాలన అరాచకాలతో ముందుకుపోతుందని అన్నారు. రాజకీయంగ ఎంతో అనుభవం గడించి పద్నాలుగేండ్లు సి.ఎం చేసి, ప్రతిపక్ష నాయకుడిగ కొనసాగుతున్న ఉద్దండుడుపై కక్షసాదింపు చర్యల్లో భాగంగానే అక్రమకేసులని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యంలో విలువలతో కూడిన రాజకీయం చేయాలేకాని ఇలా నియం తల వ్యవహరించడం దారుణమన్నారు. జనసేన ఉదయగిరి నియోజకవర్గ నేత నిమ్మలపల్లి రామచైతన్య మా ట్లాడుతు 73ఏళ్ళ వయసున్న పెద్దాయనను అరెస్టుచేయడంపై రాష్ట్రం బగ్గుమంటుందని అన్నారు. రాష్ట్రాన్ని తన సమర్ధపాలనతో అన్ని రంగాలలో ముందుకు నడిపించిన చంద్రబాబునాయుడి అరెస్టుపర్వం అత్యంత అభ్యంతరకరంగ ఎపిసోడ్‌ను నడిపించారని మండిపడ్డారు. తెలుగుదేశం, జనసేన సంయుక్తంగ దీనిపై పోరా టంచేస్తామని అన్నారు. ఈదీక్షలో టి.డి.పి నాయకులు కొల్లా రాధాకృష్ణ, మద్దూరి శ్రీనివా సులరెడ్డి, చెంచునాయుడుకూరపాటి. సుధాకర్‌రెడ్డి, కొల్లా మల్లికార్జున, మోదేపల్లి మాలకొండయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా ఉదయగిరి నియోజకవర్గ టి.డి.పినేత కాకర్ల సురేష్ మద్దతుదారులే రిలేదీక్షలు చేపట్టడం స్తానికంగ హాట్‌టాపిక్‌గ మారింది.

పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలి

కోవూరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్త : గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకో వాలని గ్రామ సర్పంచ్ శ్రీవాణి తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసోత్స ఆవల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు వైఎస్సా ర్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అం గన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయిలో బలోపేతం చేసే దిశగా అడుగులు వేయడమే కాకుండా వైఎసాసర్ సం పూర్ణ పోషణ కిట్లను అందజేయడం జరిగిందన్నారు. ఇందులో ఉన్న బలవర్ధకమైన పోషకాహారాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న, అంగన్ వాడీ కార్యకర్తలు లక్ష్మీదేవి, రాజేశ్వరి, వసుంధర, సుప్రియ, సలోమి, శ్రావణి, ఆయాలు, గర్భవతులు, బాలింతలు ఉన్నారు.

విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

కోవూరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్త : భారతీయ సివిల్ ఇంజనీరింగ్ నిపుణులు మోక్షగుండం విశ్వేశ్వర య్యను ఇంజనీర్లు ఆదర్శంగా తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్ తెలిపారు. స్థానిక డీఈ కార్యాలయంలో శుక్రవారం ఇంజనీర్స్ డే సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి విశిష్టమైన సేవలు అందించారన్నారు. అటువంటి మహనీయుని ఈ సందర్భంగా ప్రతి ఇంజనీర్ గుర్తుకు తెచ్చు కోవాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు జగదీష్, సుబ్బయ్య, రాధాకృష్ణ, రమేష్, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్త : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను తల్లి దండ్రు లు పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకోవాలని కోవూరు ఐసీడీఎస్ ప్రా జెక్టు సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూ రు పంచాయతీ పరిధిలోని గాంధీ సంఘం గిరిజన కాలనీలో శుక్రవారం పోషణ మాసోత్సవాల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు వైఎస్సా ర్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ఈ కిట్లలో బలవర్ధకమైన పోషకాహారం ఉందని, వాటిని వారు తప్పక తీసుకోవాలన్నారు. అదేవిధంగా పాలు, గుడ్లు, ఆకుకూరలు తీసుకోవడం వలన గర్భవతుల్లో ఐరన్ పాళ్లు పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు ఉన్నారు.

పారదర్శకంగా సర్వే నిర్వహించాలి

చెర్లోపాలెం(కోవూరు,) సెప్టెంబరు 15 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని పరిగణలోకి తీసుకుని ఏర్పాటు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను పారదర్శకంగా నిర్వహించేలా దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సర్వేకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోదేగుంట పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు ఉన్నారు.

మేలుజాతి పశు ఉత్పత్తిపై రైతులు దృష్టి సారించాలి

కోవూరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్త : గ్రామాల్లో అంతరించిపోతున్న పాల ఉత్పత్తిని ఘననీయంగా పెంచేం దుకు మేలుజాతి పశు ఉత్పత్తిపై పాడి రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరు పశు సంవర్ధక శాఖ డివిజన్ పరిధిలోని ముదివర్తి గ్రామీణ పశు వైద్యశాలలో శుక్రవారం ఫెటిలిటీ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మేలుజాతి పశు ఉత్పత్తిపై ప్రత్యేకమైన దృష్టి సారించిందన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పెయ్యదూడలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఇటువంటి మంచి పథకాలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ శిబిరంలో యదకు రాని పశు వులను గుర్తించి వాటికి సూడి పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 32 గేదెలకు ఆవులకు గర్భకోశ వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి చికిత్సను అందించారు. ఈ కార్యక్రమంలో వేగూరు దండిగుంట, విడవలూరు పశు వైద్యాధికారులు డాక్టర్ షబానా, డాక్టర్ చంద్రమోహన్, వాణి శంకర్, పశు సహాయకులు గోపాలమిత్రులు ఉన్నారు.

డ్రై డేను సక్రమంగా నిర్వహించాలి

కోవూరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్త : జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న డ్రైడేను సక్రమంగా నిర్వహించేలా ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా మలేరియా అధికారి ఈ. హుసే నమ్మ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోనేటి కయ్యలు ప్రాం తంలో శుక్రవారం పారిశుధ్యం, మురుగు కాలువలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ ప్రజలు చెత్తా చెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయడం ద్వారా అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి దోమల ఉత్పత్తికి వీలు కలుగుతుందన్నారు. అదేవిధంగా పారిశుధ్య సిబ్బంది క్రమం తప్పకుండా కాలువలను పరిశుభ్రం చేసి లార్వా నిర్మూలనకు ఆయిల్ బాల్స్ వేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు గృహాలను సందర్శించి దోమల ద్వారా సంక్రమించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ పి. నాగరాజు, ఆరోగ్య పర్యవేక్షకులు ఎస్‌కే ఇలియాజ్, ఏఎన్ఎం కె. చంద్రకిరణ్, ఆరోగ్య సిబ్బంది పుష్పలత, ఆశాలు ఎస్‌కే హుమేరా, ఎస్. శ్రీలత, కామేశ్వరి కృపావతి, తదితరులు ఉన్నారు.

చంద్రబాబు అరెస్టు న్యాయ సూత్రాలను విరుద్ధం

కోవూరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్త : వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల నుంచి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విముక్తి కల్పించాలని కోరుతూ శుక్రవారం కోవూరులోని వీరాంజనేయస్వామి ఆల యంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి న్యాయ సూత్రాలకు విరుద్దంగా జైలులో పెట్టడం దారుణమన్నారు. దేశంలోనే సీనియర్ నాయకుడు, రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తికి జైలులో ప్రత్యేక వసతి కల్పించాలని కోర్టు ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం అరాకొరా వసతులే కల్పించిందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు దేశవ్యా ప్తంగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించడంతో పాటు అనేక రాష్ట్రాల్లో ఐటీ ఉద్యోగులు పెద్ద ఎత్తున రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేస్తున్నారంటే చంద్రబాబు నిజాయితీ అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామారావు, రవికుమార్, శ్రీనివాసులు, జనార్ధన్, శివకుమార్, విజయ్, మురళీకృష్ణారెడ్డి, గోపాల్, వెంకటేశ్వర్లు, శ్రీహరి, బాబు, యశ్వంత్, మస్తాన్, తదితరులు ఉన్నారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళి

కోవూరు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : ఇంనీరింగ్ విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనా విధానంలో వినూ త్న సాంకేతిక ఉపకరణలను ఆవిష్కరించాలని కళాశాల్ డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కోవూరు మండలం గంగ వరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో భారతీయ సివిల్ ఇంజనీరింగ్ మేథావి మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంకేతిక సదస్సులో ఇంజనీరింగ్ విద్యార్థులు కీలకపాత్ర పో షించాలన్నారు. సివిల్ ఇంజనీరింగ్ రంగంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన విశిష్ట సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, తదితరులు ఉ న్నారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుశీల నేత్రాలయంకు చెందిన కంటి వైద్య నిపుణులు డాక్టర్ అమృత ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు.

విశ్వసాయి విద్యార్థుల ధాతృత్వం, అనాథ పిల్లలకు నిత్యావసరాల వితరణ

నెల్లూరు, సెప్టెంబరు15 ప్రభాతవార్త-విద్య నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని విశ్వసాయి ఎస్ఆర్‌కె పాఠశాల విద్యార్థులు వారి ధాతృత్వాన్ని చాటుకున్నారు. అన్నాద పిల్లలకు కావాల్సిన నిత్యావసరాలైన పప్పు దినుసులు, చింతపండు, నూనె, నెయ్యి, బియ్యం, గోధుమపిండి వంటి వాటిని వితరణచేశారు. ఈ సందర్భంగా విశ్వసాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ మాట్లాడుతు ఇటువంటి సేవా కార్యక్రమాల్లో విదా ర్యర్థులకు భాగస్వాములను చేయటం ద్వారా వారిలో సేవా గుణం పెరుగుతుందన్నారు. సమాజంలో అందరిపట్ల సోదరభావం పెంపొందుతుందన్నారు. పాఠశాల డైరెక్టర్ జి.కృష్ణమోహన్ మాట్లాడుతు ఆశ్రమాన్ని విద్యార్థులు సందర్వించటం ద్వారా వారిలో సమాజం పట్ల వాస్తవిక దృక్పదం అర్థమౌతుందని, సేవా గుణం పెరుగుతుందన్నారు. తమ విద్యార్థులు సేకరించిన వస్తువులను నేడు అనాధ పిల్లలకు వితరణ చేయటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.రఘురాం, ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులు తొలగిపోవాలి

నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులన్నీ తొలగిపోవాలని కోరుతూ నెల్లూరు నగరం లో దర్గామిట్ట బారాషహీద్ దర్గాలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్ర వారం నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బారాషహీద్ దర్గా దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేసి అల్లాను కోరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అవినీతి అక్రమాలకు తావు లేకు ండా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించి 142 మంది ఎండా ర్స్‌కి చట్టబద్ధంగా రూ.371 కోట్లు చెల్లించడం జరిగింది. చెల్లించిన కంపెనీ ఎండీలు సైతం ఎటువంటి అవ కాశాలు లేకుండా న్యాయబద్ధంగా వాళ్లకి చెల్లించాము. దానికి సంబంధించిన రికార్డులు మొత్తం మా దగ్గర ఉన్నాయి. ఈ కేసుకి చంద్రబాబునాయుడుకు ఎటువంటి సంబంధం లేదని వాళ్ళు చెప్పినా ఈ ప్రభుత్వం బుద్ధి లేకుండా సైకో జగన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా చంద్రబాబు నాయు డుకు మద్ధతుగా నిరసనలు తెలియజేయడం అభినందనీయమన్నారు.

హాజీ రషీద్ చే ముస్లీం డిక్లరేషన్ పుస్తకం ఆవిష్కరణ

నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త: నెల్లూరు నగరంలోని స్థానిక కోటమిట్ట యుసుఫియా మసీదు వద్ద హాజీ రషీద్ చేతుల మీద ముస్లీం డిక్లరేషన్ పుస్తకం ఆవిష్కరణ జరిగింది. ముస్లీం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ జియా ఉల్ హక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లీం జనాభా దామా షా ప్రకారం రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని, ఎమ్మెల్యే సీట్లు, ఎంపీ సీట్లు కేటాయిం చాలని, ఏ పార్టీ అయితే కేటాయిస్తుందో ఆ పార్టీకి ముస్లీంలు విజయానికి సహకరిస్తారన్నారు. డాక్టర్ జా కీర్ హుస్సేన్ రచించిన ముస్లీం డిక్లరేషన్ పుస్తకం ద్వారా ముస్లీంలలో చైతన్యం రావాలన్నారు. చట్ట సభ లలో ముస్లీంలకు ప్రాతినిధ్యం లేక వారి సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. చట్ట సభల్లో రాజ్యాం గానికి విరుద్ధంగా ముస్లీం సమాజానికి వ్యతిరేక బిల్లులు ఆమోదం పొందడానికి కారణం ముస్లీం ప్రజా ప్రతినిధులు లేకపోవడమేమనన్నారు. కావున ముస్లీం సమాజం సమిష్టిగా కృషిచేసి ముస్లీం ప్రతినిధులను చట్టసభల్లోకి పంపాలన్నారు. హాఫీజ్ షకీల్, హాజీ ఫజల్, హాజీ సందాని, హాజీ రహంతుల్లా, హాజీ దస్తగిరి, జిలానీ, హాఫీజుల్లా, ఫయాజ్, ఇలియాజ్, రియాజ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో పరిపూర్ణమైన ఆరోగ్యం

బుచ్చి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త పోషకాహారంతో తల్లిబిడ్డ క్షేమంగా పరిపూర్ణమైన ఆరోగ్యంగా ఉంటారని ఎసిడిపిఒ అరుణ తెలిపారు. మండలంలోను నెహ్రూనగర్‌లో ని అంగన్‌వాడీ సెంటర్‌లో పోషకాహార మాసో త్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రతి ఒక్కరు పోషక విలువలు కలిగినటువంటి ఆహారం తీసుకోవాలని ,తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆకుకూరలు, కూరగాయలు తీసు కోవాలని చెప్పారు. ప్రతి రోజు మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్ ,క్యాలరీలు, కొవ్వు, విటమినట్లు, ఖనిజ లవణాలు నీరు ఉండేలా చూసుకోవాలని చెప్పారు. వండిన పదార్థాలపై మూతలు ఉంచాలని పరిశుభ్రంగా పెట్టుకోవాలని అన్నారు. అంగన్‌వాడీకేంద్రంలో ఇచ్చే వైఎస్ఆర్ సంపూర్ణ పోషకాలు తీసుకొని వినియో గించుకోవాలని సూచించారు. 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు ప్రతి నెల బరువు, ఎత్తు తీసుకోవాలని చెప్పారు. పిల్లల పట్ల పూర్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి .శకుంతల, ఎంఎల్‌హెచ్‌పి షాలినీ, ఆశావర్కర్లు, ఎన్ఎంఎలు, అంగన్‌వాడీ టీచర్లు తల్లులు పాల్గొన్నారు.

రైతులకు మండల వ్యవసాయ స్థాయి శిక్షణా కార్యక్రమం

కొడవలూరు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త: కొడవలూరు మండల కేంద్రంలో శుక్రవారం ఆత్మవారి సౌజ న్యంతో రైతులకు మండల స్థాయి శిక్షణా కార్యక్రమాని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఇ. శైలజ కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మా ట్లాడుతూ రబీ సీజన్లో ఎన్ఎల్ఆర్- 34449, ఎన్ఎల్ఆర్- 3354, ఎన్ఎల్ఆర్- 40024. ఎన్ఎల్ఆర్- 3238. ఎన్ఎల్ఆర్- 40054, బిపిటి-5204 మరియు ఎన్ఎల్ఆర్- 15048 రకాలని సాగుచేసు కోవా లని సూచించారు. విత్తనం కొన్న వెంకటనే మొలక శాతం నిర్ధారించుకోవాలని మరియు విత్తనం విత్తే సమ యంలో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూ రు, విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. లోకేష్ బాబు మాట్లాడుతూ వరి మరియు వేరుశనగ పంటలలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. రైతులు ద్రవరూప జీవన ఎరువులు తప్ప కుండా వాడుకోవాలని తెలియజేశారు. వేరుశనగలో అధిక దిగుబడి కొరకు టిఎజి- 24 బదులు టిసిజిఎస్- 1694 రకాన్ని సాగు చేసుకోవాలని తెలిపారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతిలో విత్తనం అందుబాటులో ఉంటుందని అన్నారు. అదేవిధంగా వరిలో ఆశించే చిడ పీడలు మరియు వాటి ని వారణ చర్యలను గురించి వివరించారు. తదుపరి ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి యూ. గీత కుమారి మాట్లాడుతూ రైతులు మట్టి పరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలని తెలిపారు. తద్వార వాటి ఫలితాలు ఆధారంగా ఎరువులు మోతాదు నిర్ణయించుకొని ఖర్చు తగ్గించుకోవాలని సూచిం చారు. అంతేకాక మట్టి నమూనా సేకరణా పద్ధతి మరయు పచ్చిరొట్ట ఎరువులు ప్రాముఖ్యత వాటి అవశ్యకత గురించి తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సిహెచ్ లక్ష్మీ వ్యవసాయ పథకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. లోకేష్‌బాబు, మండల రైతులు విఎఎలు పాల్గొన్నారు.

రౌడీయిజాన్ని ఎదుర్కొందాం

నెల్లూరు సెప్టెంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం వైసీపీ పార్టీ నేతలు చేస్తున్న రౌడీయిజాన్ని ధైర్యంగా ఎదుర్కో వాలని అందుకు అండగా మీకు నేనుంటాని ప్రముఖ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భరోసా ఇచ్చారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో మౌన దీక్ష చేస్తున్న విషయాన్ని శ్రీనివాసులురెడ్డి తెలుసుకున్న బాలకృష్ణ తెలుగుమహిళలకు ఫోను చేశారు. ఈ సందర్భంగా ఫోనులో ఆయన మాట్లాడుతూ వైసీపీకత్వరలోనే చరమ గీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. మహిళలందరూ ఇంటింటికి వెళ్ళి చంద్రబాబు ప్రవేశపె ట్టనున్న మేనిఫెస్టోను వివరించాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌తో లక్షలమందికి ఉపాధి అవకా శాలు కల్పించామని బాలకృష్ణ అన్నారు. అందులో శిక్షణ పొందిన వారే నేడు హైదరాబాదులో ఐటీ రంగం లో రాణిస్తూ ఉన్నారన్నారు. సిటీలో ఎవరికి ఏ ఆపద వచ్చినా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అండగా ఉంటాం న్నారు. ఆరునెలల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని బాలకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. గురువారం విజయ వాడలో విలేఖరులతో జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ రానున్న ఎన్నికల్లో టీడీపీతో కలిసి పోటీ చేస్తా మని ప్రకటించడంతో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా ఈ రిలే నిరాహార దీక్షకి మద్దతు పలి కారు. ఈ శిబిరంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ముప్పాళ్ళ విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మ ధు, టీడీపీ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, పిట్టి సత్య నాగేశ్వరరావు, మొయినుద్దీన్, కప్పిర శ్రీనివాసులు, కప్పిర రేవతి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్‌లో నిర్విరామంగా అభివృద్ధి కార్యక్రమాలు

నెల్లూరు సిటీ, సెప్టెంబరు 15, ప్రభాతవార్త రూరల్ నియోజకవర్గంలో తాను ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే నిర్విరామంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఎంపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. రూరల్ నియోజకవర్గంలోని 19వ డివిజన్ శ్రీహరి నగర్‌లో రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షే మాలకు సమప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. డివిజన్ పరిధిలో రోడ్లు, డ్రైన్ల ని ర్మాణం వంటి పలు కార్యక్రమాల కోసం నిధులను కేటాయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఎంపీపీ బూడిద విజయకుమార్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్ కుమార్‌రెడ్డి, జిల్లా వైసీపీ యూత్‌విభాగం అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షులు మొయిళ్ళ గౌరీ, కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, మున్సి పల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైసీపీ నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఆరు నెలల్లోనే సంపూర్ణ అభివృద్ధి

నెల్లూరు సిటీ, సెప్టెంబరు 15, ప్రభాతవార్త తాను నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల కాలంలోనే రూరల్ ప్రాంతాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేశానని ఎంపీ రూరల్ నియోజ కవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. రూరల్ 24వ డివిజన్‌లోని పడారుపల్లి ప్రాంతంలో రూ.60 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణాలకు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి శంకు స్థాపన చేశారు. అనంతరం ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ 24వ డివిజన్‌లో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తోడుగా మరో కోటన్నర రూపాయల నిధులను మంజూరు చేస్తామన్నారు. టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. డివిజన్లో ఏ ప్రాంతాల్లో అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలు అవసరమో స్థానిక నాయకులు ద్వారా గుర్తించి అవసరమైన మేరకు నిధులు విడుదల చేస్తామని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. త్వరలోనే ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి సరైన వైద్యాన్ని అందచేయడమే ఆరోగ్య సురక్ష కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు నియోజకవర్గంలో అభివృద్ధి కూడా అదే స్థాయిలో జరుగుతుందన్నారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, తమను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కార్పొరేటర్లు మొయిళ్ళ గౌరి, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, మొయిళ్ళ సురేష్‌రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఎంపీలు వేమిరెడ్డి, ఆదాల సమక్షంలో వైసీపీలో చేరిన మేయర్ స్రవంతి

నెల్లూరు సిటీ, సెప్టెంబరు 15,ప్రభాతవార్త నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ తిరిగి వైసీపీలోకి చేరారు. మేయర్ స్రవంతి దంపతులను ఎంపీలు వేమిరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మేయర్ స్రవంతి తన పొరపాటును తెలుసుకుని తిరిగి వైసీపీలోకి రావడం మంచి విషయమన్నారు. సీఎం జగన్ స్రవంతికి మేయర్ అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. తిరిగి సొంత గూటికి వచ్చిన స్రవంతిని అభినందించారు. పార్టీలో ఎంతో భవిష్యత్తు ఉందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ నాయకులతో కలిసి పనిచేయాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేయాలని సూచించారు. అదే విధంగా పార్టీ నాయకులందరిని సమన్వయం చేసుకుంటూ నగరాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, జడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి, ఇతర కార్పొరేటర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆనందలహరి పాఠశాలకు దేశనాయకుల చిత్రపటాలు బహూకరణ

వింజమూరు, సెప్టెంబర్15, ప్రభాతవార్త: వింజమూరులోని పాతూరులోని ఆనందలహరి పాఠశాలకు పాఠశాల పూర్వ విద్యార్థి , చిరు వ్యాపారస్తుడు చిట్టినేని వెంకటేశ్వర్లు పాఠశాలకు స్వతంత్ర సమర యోధులు, దేశనాయకుల చిత్ర పటాలను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వెంకట సుబ్బయ్యకు అందజేశారు. ఈసందర్భంగా ప్రధానో పాధ్యాయుడు మాట్లాడుతూ చిట్టినేని వెంకటేశ్వర్లు సమోసాల వ్యాపారం చేసు కుంటూ జీవనం సాగిస్తూ తాను సంపాదించుకున్న చిరు సంపాదనలో కొంతభాగాన్ని ప్రభుత్వ పాఠశాలలకు దేశ నాయకుల చిత్రపటాలను అందించాడన్నారు. వెంకటేశ్వర్లు తాను చదివిన పాఠశాలకే కాకుండా ప్రభుత్వ కార్యాలయాలకు కూడా దేశనాయకుల చిత్ర పటాలను అందిస్తుంటాడన్నారు. ఇలాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జూపల్లి వెంకటేశ్వర్లు, పి.కొండారెడ్డి, ఎ.చంద్ర, శైలజ, విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఘాట్‌ను పరిశీలించిన ఎంపీ ఆదాల

నెల్లూరు సిటీ, సెప్టెంబరు 15,ప్రభాతవార్త వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా రూరల్ 41వ డివిజన్ ఇరుకడల పరమేశ్వరి దేవస్థానం సమీపంలోని గణేషన నిమజ్జన ఘాట్‌ను శుక్రవారం సాయంత్రం పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నగర కమీషనర్ వికాస్ మర్మత్, జిల్లా ఎండోమెంట్ ఏసీ శ్రీనివాసరావు తదితరులతో కలిసి పరిశీలించారు. వినాయక చవితి ఉత్సవాల్లో చిన్నపాటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గణేష్ ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు సమయంలో ఎక్కడ చిన్నపాటి ఇబ్బంది కలగకుండా అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు అధికారులను ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి సభ్యులు సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

స్కిల్ డెవలప్‌మెంటులో అవినీతికి తావు లేదు

రూ.371 కోట్లకు అణాపైసలతో సహా లెక్కలు ఉన్నాయి

నెల్లూరు సెప్టెంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం చంద్రబాబు హయాంలో విద్యార్థులకు ఇచ్చిన స్కిల్ డెవలప్‌మెంటు శిక్షణకు ఖర్చు చేసిన రూ.371కోట్లకు అణాపైసలతో సహా లెక్కలను డిజిటెక్ అధినేత వికాస్ కన్వేల్‌కర్ అనారోగ్యంతో ఉన్నా వివరాలను పూర్తిస్థాయిలో అందించాడని, స్కిల్ డెవలప్‌మెంటులో ఎలాంటి అవినీతి జరగలేదని, మా దగ్గర ఉన్న ఆ లెక్కలతో తేటతెల్లం అవుతోందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చేస్తున్న రిలేనిరాహార దీక్షకు మద్దతుగా సోమిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కావాలనే సీఎం జగన్ చంద్రబాబు నాయుడు బయట ఉంటే సార్వత్రిక ఎన్నికల్లో గెలవలేడనే ఆలోచనతో ఆయనను ఒక పథకం ప్రకారం జైలుకు పంపించాడని ఆరోపించాడు. 350 ట్రక్కుల్లో, 6 ఇంజనీరింగు కళాశాలలకి, 34 పాలిటెక్నిక్ కాలేజీలకి మెటీరియల్‌ను పంపించిన దగ్గర శిక్షణ పొందిన విద్యార్థుల పేర్లు, ఫోను నంబర్లను డిజిటెక్ సంస్థ అధినేత ఇవ్వడం జరిగిందన్నారు. 350 ట్రక్కుల వివరాలు ఇచ్చాడని మీరు ఇందులో ఎక్కడైనా అవినీతి జరిగి ఉంటే అడగమన్నారు. ఒక వెండర్‌ని పిలిచి చంద్రబాబుకి స్కిల్ డెవలప్‌మెంటులో లంచం ఇచ్చినట్లు సాక్ష్యం చెప్పాలని, ఇందులో పనిచేసిన అందరని జైలుకి పంపిస్తామని సీఐడి అధికారులు ఒత్తిడి తెచ్చి వారికి లొంగకపోయేసరికి డిజిటెక్ అధినేత వికాస్ కన్వేల్‌కర్‌ను రెండుసార్లు జైలుకు పంపారని ఆరోపించారు. ఈ పోలీసుల ఒత్తిడితో వికాస్ జైల్లో మగ్గిపోతూ ఆయనకి నేడు గొంతు క్యాన్సర్స్ బారినపడ్డాడని సోమిరెడ్డి ఆవేదన వ్యక్తంచేశాడు. 2019 మే చివరలో జగన్ సీఎం అయ్యాడు, గవర్నమెంటు ఆఫ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంటులో ఏపీ నంబర్‌లో ఉందని అన్నప్పుడు జగన్ ఆ ఘనత నాదేనని 2019 నవంబర్ న్యూస్ లెటర్ స్కిల్ ఏపీఏపీఎస్ఎస్‌డీసీ ఇండియాస్ బెస్ట్ స్టేట్ ఇన్ స్కిల్ డెవలప్‌మెంట్ 2019 అని జగన్ ఫోటో వేసుకుని అడ్వర్‌డైజ్‌మెంటు వేసుకున్నాడని, సీఎం అయిన 3నెలలకే ఏపీ స్కిల్ డెవలప్‌మెంటు తెచ్చిందే చంద్రబాబని ఇదుపులపాయలో స్కిల్‌డెవలప్‌మెంట్ పెట్టింది రాజారెడ్డి కాదని విమర్శించాడు. మందు, ఇసుకలపై దోచుకుంటున్న ధనం సుమారు రూ.6నుండి 700వందల కోట్లన్నారు. ఏదఏమైనా చంద్రబాబు జైల్లో ఉంటేనే మేము గెలవగెలమనే ఉద్దేశ్యం, ప్రజల్లో తమపై వ్యతిరేకత ఉందనే అర్థం చేసుకుని ఇంత దుర్మార్గానికి జగన్ ఒడిగట్టాడని ధ్వజమెత్తాడు. నువ్వు అంటరానివాడివి, నీది అంటరాని పార్టీ నీ తండ్రే పొత్తు పెట్టుకున్నాడు. బిల్ క్లింటన్, బిల్‌గేట్స్ లాంటి వాళ్ళతో చర్చించా అలాంటి నేతని రాజమండ్రి జైల్లో పెట్టించిన నీచుడివి నువ్వు నిజాయితీ గురించి మాట్లాడేది. రూ. 10లక్షల కోట్ల అప్పు చేసి, లక్షా 50వేలకోట్లు పెండింగ్ బిల్లులు పెట్టి నువ్వు రోజు ధనాన్ని దోచుకుంటున్నావంటే నీకంటే రాష్ట్రంలో నీచుడు ఏవరైనా ఉన్నారాని సోమిరెడ్డి ప్రశ్నించారు. సీఎం పేషీలో పాత బిల్లు రావాలని ఒక వ్యక్తి ప్రయత్నం చేస్తే రూ. 200కోట్లకు రూ. 60కోట్లు ఇస్తే ఆ బిల్లు ఇస్తారా ఇలాంటిది చరిత్రలో ఇప్పటివరకు చూసిన దాఖలాలు లేవని చంద్రమోహన్‌రెడ్డి వివరించారు. చంద్రబాబు ఉన్న పరిస్థితులను అర్థం చేసుకుని జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ టీడీపీకి ఇస్తున్న మద్దతు, ఆయన మాట్లాడిని మాటలు తనకు ఎంతో సంతోషానిచ్చిందని, దాంతో నేను పవన్‌కళ్యాణ్‌కు ట్విట్టర్‌లో కృతజ్ఞతలు తెలిపానని వెల్లడించారు. చంద్రబాబుపై నూటికి నూరు శాతం తప్పుడు కేసు పెట్టారని ఇది ముమ్మాటికి నిజమన్నారు. జగన్ పరిపాలనతో రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళ్ళిపోయిందని ఇప్పటికే ప్రజలందరూ ఏకంగా పార్టీలతో పనిలేకుండా చంద్రబాబునాయుడు జైలు నుండి విడుదల అయ్యేవరకు పోరాటాలు చేస్తున్న నాయకులకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. మొదట కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సోమిరెడ్డిలు చంద్రబాబునాయుడు జైలు నుంచి విడుదలవ్వాలని అఖండ జ్యోతిని వెలిగించారు.

మైనార్టీల అభ్యున్నతికి పాటుపడుతున్న ఏకైక పార్టీ బీజేపీ

నెల్లూరు సెప్టెంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం ముస్లింల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడుతున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ, ప్రధాని నరేంద్రమోదీయేనని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో బాజీ విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలకు అతీతంగాఇ అన్ని విధాల కేంద్ర ప్రభుత్వం మైనార్టీలకు సహాయ సహకారాలను మోదీ అందిస్తున్నారని అందులో ఏ మాత్రం అతిశయోక్తి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం స్కాలర్ షిప్, ప్రీ మెట్రిక్స్ స్కాలర్‌షిప్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్, మెరిట్ కం మీన్స్ ఆధారిత స్కాలర్‌షిప్, యుపిఎస్‌సి ప్రిలిమ్స్ క్లియర్‌లో విదేశీ చదువుల కోసం విద్యా రుణాలపై వడ్డీ రాయితీ లాంటి ఎన్నో పథకాలను మైనార్టీల కోసం ప్రవేశపెట్టి పేద ముస్లింలను ఆదుకుంటోందన్నారు. ఈ సమావేశంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్‌షఫీ ఉల్లా, మాజీ కార్యవర్గసభ్యుడు షేక్ అబ్దుల్ రెహమాన్, రాష్ట్ర కోశాధికారి సయ్యద్ పాజహాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాదర్‌బాషా, కార్యదర్శి అష్టల్, షేక్ షకీల, సయ్యద్, నవీద్, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

వసతి గృహ భవనం నివాసయోగ్యమైనది కాదు

వరికుంటపాడు,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త : వరికుంటపాడు లో ఉన్నటువంటి బిసి బాలుర వసతి గృహాము శిధిలావస్థకు చేరి ఉందనీ ,నివాసయోగమైనది కాదు కాబట్టి వెంటనే విద్యార్థులను వేరే చోటుకి తరలించాలనీ కావలి అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫిసర్ సుధాకర్ సూచించారు.స్థానిక వసతి గృహాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ,వసతి గృహంలో ఉన్న 14 రూములను పరిశీలించి,గదుల స్లాబు పూర్తిగా దెబ్బతిని ఉన్నదనీ,అక్కడ పిల్లలు ఉంటే ఏ క్షణానైన ప్రమాదం సంబవించే అవకాశం ఉంది కాబట్టి వెంటనే పిల్లలను వేరే భవనంలోకి మార్చేందుకు సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్ సహకారంతో మార్చాలనీ ,వసతి గృహా సంరక్షణ అధికారి కి సూచించారు.అలాగే జిల్లా అధికారుల దృష్టికి ఈ సమస్యను తాను తీసుకువెళ్ళి ,పరిష్కరించేందుకు కృషి చేస్తాననీ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి సుధాకర్ అన్నారు.అనంతరం విద్యార్థులను మెను గురించి ,ఇతర సమస్యలపై ఆరా తీసారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్ ,వసతి గృహ సంరక్షణ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కెనరా బ్యాంకు ఆర్థికసహాయం

సంగం సెప్టెంబర్ 15 ప్రభాతవార్త సంగం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కెనరా బ్యాంకు విద్యాజ్యోతి పథకంలో భాగంగా విద్యార్థులకు 20 వేల రూపాయాలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో కెనరా బ్యాంకు మేనేజర్ అశోక్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య పాల్గొన్నారు.

నిందితుడు అరెస్ట్...

వరికుంటపాడు,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త : బాలికపై అత్యాచార కేసులో ప్రధాన నింతుడును అరెస్ట్ చేసినట్లు కావలి డిఎస్పి వెంకటరమణ తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కావలి డిఎస్పి వెంకటరమణ మాట్లాడుతూ ఆగష్టు 23 వ త తేదిన వరికుంటపాడు గ్రామములో జరిగిన 5 సంవత్సరాల బాలికపై అత్యాచారం కేసులో నిందితుడు సవరం మాల్యాద్రి పరారిలో ఉండగా , గాలింపు చర్యలు చేపట్టగా,ఈ రోజు మాసిన బట్టలను మార్చుకునేందుకు ఇంటికి వచ్చారనే సమాచారంతో అతని నీ అరెస్ట్ చేశామనీ డిఎస్పి తెలిపారు.కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు.నిందితుడిని పట్టుకోవడంలో విశేషంగా కృషి చేసిన ఎస్సై విజయ్ శ్రీనివాస్,సిబ్బందినీ డిఎస్పి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలనీ,చిన్నారులు లవ్ అనే ఎట్రాక్షన్ లో పడుతున్నారనీ,కాబట్టి తల్లిదండ్రులు పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు.ఈ కార్యక్రమములో సిఐ గిరిబాబు,ఎస్సై విజయ్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వచ్చేది టిడిపి ప్రభుత్వమని వైసిపి నాయకులకు గుణపాఠం చెబుతాం

కావలి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త వైసిపి అన్నా. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన అన్నా ప్రజలు అసహ్యించుకుంటున్నారని రానున్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని వైసిపి నాయకులకు సరైన గుణపాఠం చెబుతామని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హెచ్చరికలు చేశారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ కావలి టిడిపి కార్యాలయంలో మాలేపాటి ఆధ్వర్యంలో మూడో రోజు శుక్రవారం బోగోలు మండల పార్టీ నాయకులు రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. రిలేనిరాహారదీక్షలో కూర్చున్న మాలేపాటికి, టిడిపి నాయకులకు పలువురు పూలమాలలు వేసి మద్దతు ఇచ్చారు. అనంతరం మాలేపాటి మాట్లాడారు. రానున్నది టిడిపి ప్రభుత్వమని వైసిపి నాయకులు చేసే దుర్మార్గాలు, దోపిడీలు మొత్తం బయటకు తీస్తామని ఎవరినీ వదిలిపెట్టేది లేదని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. వైసిపి పాలనను చూసి అసహ్యించుకున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ టిడిపితో పొత్తు పెట్టుకుంటామని చెప్పడం శుభపరిణామమన్నారు. నారా చంద్రబాబునాయుడు జాతీయ నాయకుడు అని, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లినాయకుడు అని ఎద్దేవ చేశారు. జగన్‌రెడ్డి లాగా చంద్రబాబు అక్రమాలు, దోపిడీలు చేయలేదన్నారు. చంద్రబాబునాయుడు పరిపాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని జగన్‌రెడ్డి పాలనలో నిలుపుదల చేశారన్నారు. అక్రమంగా తరలించిన గ్రావెల్‌ని, మట్టిని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఏ ప్రజాప్రయోజనాలకు తరలించారో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.జగన్మోహన్‌రెడ్డి జైలు జీవితం అనుభవించాడని ఆ బురదను అందరికి పూయాలని మచ్చలేని నేత చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.అనంతరం బాబుతో నేను అనే కార్యక్రమంలో మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి నాయకులు,కార్యకర్తలు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, మొగిలి కల్లయ్య, బొట్లగుంట శ్రీహరినాయుడు, ఏగూరు చంద్రశేఖర్, జ్యోతిబాబురావు, గుత్తికొండ కిషోర్‌బాబు, తటవర్తి వాసు, మంచాల ప్రసాద్, ఉప్పాల శ్రీనివాసులు, సోమయ్యగారి రాంబాబు, బోగోలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాలేపాటి నాగేశ్వరరావు, లేళ్ళపల్లి సుధీర్‌బాబు, మహిళా శక్తి మహిళా నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం టిడిపి కార్యాలయం నుండి బైక్‌లతో ర్యాలీగా బయలుదేరి రైల్వే రోడ్డులోని జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

వైసిపి కావలి పట్టణ అధ్యక్షులుగా కేతిరెడ్డి

కావలి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త కావలి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డిని రెండో సారి నియమిస్తూ వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శుక్ర వా రం ఉత్తర్వులు పంపారు. ఆయనను రెండో సారి నియ మించడం పట్ల వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి వైసిపి పట్టణ అధ్యక్షులుగా పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డికి అన్ని విధాల ఆయనకు సహకారం అందిస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడ్డారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వైసిపి పట్టణ పగ్గాలు కేతిరెడ్డికి ఎమ్మెల్యే ప్రతాప్‌కు మార్‌రెడ్డి అప్పజెప్పడం జరిగిందని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు.

18 సంవత్సరాలు నిండిని ప్రతి ఓక్కరూ ఓటు హక్కు పొందాలి

నెల్లూరు,సెప్టెంబరు15 ప్రభాతవార్త-విద్య 18 సంవత్సరాలు నిండిని ప్రతి ఓక్కరు ఓటు హక్కు పొందాలని జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక ఆపార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో ఫస్ట్‌ఓట్ ఫర్ జనసేన కార(యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యువత చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్ ఉందన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతిఓక్కరు ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హకు 7ను వినియోగించుకోవాలని కోరారు. ఇందుకోసం యువత వారి ఆధార్‌కార్డు, పాస్‌పోర్టుసైజ్ ఫోటో, 10వ తరగతి మార్కుల జాబితా నకలు లను తమ కార్యాలయంలో గానీ లేదా డివిజన్ ఇన్‌చార్జ్‌ల వద్దగాని, ఇచ్చి ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు. ఈ ప్రక్రియ త్వరలో ముగియనుందని, రాష్ట్రాబివృద్ధి కాంక్షించే అందరూ వారి వారి ఓటును విధిగా నమోదు చేసుకోవాలని సూచించారు. తాము నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో అన్నీ డివిజన్‌లలో ఈ ఓటరు నమెదు కార్యక్రమాన్ని ఏర్పాటుచేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందరరామిరెడ్డి, ఆలియా, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ

మర్రిపాడు,సెప్టెంబర్15,ప్రభాతవార్త: రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ పరిపాలనా తీరు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా సాగుతుందని రాష్ట్ర మాజీమంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆరోపించారు. మండల కేంద్రమైన మర్రిపాడులో తెలుగుదేశంపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మండల టిడిపి అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహారదీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాంనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రతి వ్యక్తి గొంతు నొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న రాక్షసకాండ రాజకీయ పైశాచిక దుశ్చర్యను అన్ని రాజకీయ